1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం | అక్టోబర్ 29, 2024 | www.navatelangana.com

## మున్సిపల్ కమిషనర్ మకరంద్ బదిలీ

- నిజామాబాద్‌కు రానున్న దిలీప్‌కుమార్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మకరంద్ బదిలీ అయ్యారు. రాష్ట్రంలో 13 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మకరంద్‌ను హైదరాబాద్ సీసీఎస్‌పీ డైరెక్టర్‌గా నియమించారు. కాగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా దిలీప్ కుమార్ బదిలీపై రానున్నారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జెడ్పి సీఈవోగా పనిచేస్తున్న ఆయనను ఇక్కడకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.




మంద మకరంద్.. దిలీప్‌కుమార్

## ప్రజావాణిలో ఫిర్యాదు ఇచ్చేందుకు వెళ్తే కించపరిచిన కామారెడ్డి కలెక్టర్

- దూరంగా ఉండాలంటూ వివక్ష చూపిన వైనం
- కలెక్టరేట్ డోర్‌కు వినతి పత్రం అందజేసి సీపీఐ(ఎం) వినూత్న నిరసన

వివరాలు మెయిన్‌లో..



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడానికి వెళ్తే.. కలెక్టర్ అశిష్ సంగ్వాన్ కించపరిచినట్టు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. నాయకులతో కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లగా.. మెట్ల మీద నుంచి కిందకు దింపి దూరం ఉండి మాట్లాడాలని, దగ్గరికి రావద్దు అని కలెక్టర్ అవమానకరంగా మాట్లాడి కించపరిచారని తెలిపారు. దానికి నిరసనగా కలెక్టరేట్ డోర్ కి వినతిపత్రం ఇచ్చామని తెలిపారు.

# విద్యార్థి దశ నుంచి ఉద్యమబాట




- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు ప్రస్థానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా మూడోసారి ఎన్నికైన రమేశ్‌బాబు.. విద్యార్థి దశ నుంచి ఉద్యమబాట పట్టినట్టు పార్టీ నాయకులు తెలిపారు. ఆయన ఉద్యమ ప్రస్తానం వివరించారు. 1990 నుండి విద్యార్థి సంఘంలో చేరి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 1998 నుంచి 15 సంవత్సరాలకుపైగా సుదీర్ఘకాలం పాటు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, సీపీఐ(ఎం) నగర కార్యదర్శిగా పనిచేశారు. 2017లో జరిగిన 21వ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శిగా తొలిసారి ఎన్నికైయ్యారు. తదనంతరం 2022 జనవరిలో జరిగిన 22వ మహాసభలో రెండోసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకైయ్యారు. తాజాగా 26. 27వ తేదీల్లో నిర్వహించిన 23వ జిల్లా మహాసభలో మూడోసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నికైయ్యారు.

విద్యార్థి దశ నుండే పుస్తకాల కొరతకు వ్యతిరేకంగా, హాస్టల్ విద్యార్థుల సమస్యల పైన, మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఫీజు రియంబర్స్మెంట్ ను కల్పించాలని జరిగిన అనేక ఉద్యమాల్లో ముందుండి పోరాడారు. అనంతరం కార్మిక నాయకుడిగా స్కీం వర్కర్ల సమస్యలతో పాటు నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మికు అధ్యక్షుడిగా, సుజిత్ ఫ్యాక్టరీ ఇక సంఘానికి అధ్యక్షుడిగా, ఇతర అనేక కార్మికుల నాయకత్వం వహించి వారి వేతనాల సమస్యల పైన సౌకర్యాల పెంపుదల కోసం ఉద్యమాలు నిర్వహించారు.

పార్టీ జిల్లా కార్యదర్శిగా పేద ప్రజలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పోరాటాలు నిర్వహించటంతో పాటు జిల్లాలో అనేక కేంద్రాల్లో భూపోరాటాల్లో పాల్గొని పేదల చేత గుడిసెలు వేయించారు. ప్రజా సమ స్యల పైన నిరంతరం పోరాడే మనస్తత్వం ఉండటం వల్లనే పార్టీ కార్యకర్తలు మూడవసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నట్టు జరిగిందని తెలిపారు. ఉద్యమాల సందర్భంగా అనేక మార్లు కేసులు ఎదుర్కొని ప్రభుత్వం అణిచివేతకు వెనక్కి తగ్గకుండా ఉద్యమాల్లో మరింత చురుకుగా పట్టుదలగా పాల్గొనటమే ఈ అవకాశాలకు కారణమని తెలిపారు.

### అతిసాధారణ పేద కుటుంబం నుంచి..

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు

అతి సాధారణ పేద కుటుంబంలో అడవల లక్ష్మికి జన్మించా. చిన్నతనంలో తండ్రి చనిపోయినా తల్లి కూలి పని చేసుకుని తమ పెంచి పెద్దచేసింది. కష్టాలను అనుభవించటంతో పాటు కష్టాలకు కారకులైన వారిని ఎదిరించినప్పుడే మేలు జరుగుతుందని సుందరయ్య లాంటి వారి త్యాగాన్ని అధ్యయనం చేయడంతో పార్టీ వైపు ఆకర్షితుడిని అయ్యా. పార్టీ ఉద్యమాల్లో ప్రజా జీవితంలో ఎటువంటి మచ్చ లేకుండా కొనసాగటం వల్లనే తనకు ఈ బాధ్యతలు అప్పగించారని భావిస్తున్నా. పార్టీ అప్పగించిన ఈ బాధ్యతల్లో శక్తి మేరకు ఉద్యమ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



## సమస్యల పరిష్కరమే లక్ష్యంగా
# ప్రజాపోరాటాలకు పునరంకితమవుతాం

- సీపీఐ(ఎం) నిజామాబాద్ జిల్లా కమిటీ ఎన్నిక
- కార్యదర్శిగా మరోసారి రమేశ్‌బాబు ఏకగ్రీవం
- 14 మందితో కమిటీ
- మహాసభలు విజయవంతం చేసినవారికి ధన్యవాదాలు : సీపీఐ(ఎం) జిల్లా కమిటీ




సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు.. ఎన్నికైన జిల్లా కమిటీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

సీపీఐ(ఎం) నిజామాబాద్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. పార్టీ జిల్లా కార్యదర్శిగా రమేశ్‌బాబు మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికై య్యారు. 26, 27వ తేదీల్లో నిర్వహించిన పార్టీ జిల్లా 23వ మహాసభలు ముగిసిపోగా.. చివరి రోజు సాయంత్రం పార్టీ కమిటీని ఎన్నుకున్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.

పార్టీ నిజామాబాద్ జిల్లా కార్యదర్శిగా ఏ రమేష్ బాబు మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శివర్గ సభ్యులుగా పెద్దివెంకట్ రాములు, నూర్జహాన్, శంకర్‌గౌడ్, వెంకటేష్, నాగన్నను ఎన్నుకోగా, జిల్లా కమిటీ సభ్యులుగా ఏషాల గంగాధర్, నన్నేసాబ్, జంగం గంగాధర్, సుజాత, కొండ గంగాధర్, విగ్నేష్, సురేష్, రామ్మోహన్‌రావును ఎన్నుకున్నారు.

**మహాసభలు విజయవంతం**

కాగా 26, 27వ తేదీల్లో నిర్వహించిన పార్టీ జిల్లా 23వ మహాసభలు విజయవంతంగా ముగిసినట్టు రమేశ్‌బాబు తెలిపారు. విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మొదటిరోజు ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించాగా, రెండోరోజు ఎంపిక చేసిన ప్రతినిధులతో మహాసభ కొనసాగింది. ప్రతినిధుల సభలో మూడేండ్ల కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టారు. రంగాల వారీగా ప్రాంతాలవారీగా ప్రతినిధులు చర్చించి తమ అభిప్రాయాలను తెలియజేశారు. 27న సాయంత్రం నూతన జిల్లా కమిటీని 14 మందితో ఎన్నుకున్నారు.

**సమస్యల పరిష్కరమే లక్ష్యంగా ప్రజాపోరాటాలు చేపడతాం**

మహాసభల్లో ఇది వరకు చేపట్టిన కార్యక్రమాలతో పాటు భవిష్యత్తులో చేపట్టబోయే ఉద్యమాలపై పలు అంశాలు చర్చించినట్టు తెలిపారు. జిల్లాలో ఇండ్లు లేని నిరుపేదలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు, ఇండ్ల స్థలాలకు అనేక మార్లు పోరాటాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడంతో ఇంటి అద్దెలను భరించలేక ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు దశాబ్దాల తరబడి ఇంటి పట్టాలను మంజూరు చేయలేదని తెలిపారు. పేదల పట్ల ఈ ప్రభుత్వాలకు ఉన్న వైఖరిని అర్థం చేస్తుందని, రాబోయే కాలంలో పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆందోళనలో నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో అత్యధికంగా పనిచేస్తున్న బీడీ కార్మికులకు రోజురోజుకు పని దినాలు తగ్గిపోయి ఆదాయాలు పడిపోతున్నాయని, ప్రభుత్వమే బీడీ పరిశ్రమను ఏర్పాటు చేసి కార్మికులకు ఉపాధి అవకాశాలను పెంచటానికి కృషి చేయాలని కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహించడానికి నిర్ణయం చేసినట్టు తెలిపారు. జిల్లాలో మూసివేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని, నిజామాబాద్ కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో నిధులు కేటాయించి పునరుద్ధరించాలని దాని వలన రైతులు, కార్మికులకు ఉపయోగపడుతుందని, ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకురావడానికి పార్టీ తరపున ఆందోళన నిర్వహించడానికి నిర్ణయించినట్టు తెలిపారు. జిల్లాలో పండే చెరుకు మొక్కజొన్న వరి పంటలకు మద్దతు ధర బోనస్‌ను చెల్లించాలని చర్చించినట్టు తెలిపారు. పసుపు బోర్డును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేసి పసుపు ధర కేంద్రం నిర్ణయించి అమలు జరపాలని డిమాండ్ తో పోరాటాలు నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. అదే విధంగా పలు అంశాలపై నిర్ణయాలు చేసినట్టు తెలిపారు. ఈ మహాసభ తీసుకున్న కర్తవ్యాల అమలు కొరకు రాబోయే మూడు సంవత్సరాలు పార్టీ జిల్లా కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు జంగం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



రమేశ్‌బాబుతో.. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగన్న, శంకర్‌గౌడ్, వెంకటేశ్, పెద్దివెంకట్‌రాములు, నూర్జహాన్

## చెస్‌బాక్సింగ్‌లో మెరిసిన ప్రతిభ



నవతెలంగాణ-పిట్లం

ఆరవ అంతర్జాతీయ చెస్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో మండల కేంద్రానికి చెందిన తక్కడపల్లి ప్రతిభ మూడవసారి కాంస్య పథకం సాధించి రికార్డ్ సృష్టించారు. 2024 అక్టోబర్ 23 నుండి 28 వరకు ఆర్మేనియాలో జరిగిన ఆరవ అంతర్జాతీయ చెస్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో కాంస్య పథకం కైవసం చేసుకున్నారు. కాగా ఈసారి జరిగిన ఛాంపియన్ షిప్ లో ప్రతిభ ఆడే వెయిట్ కేటగిరి తొలగించి తనకన్నా ఏడు కిలోల అధిక బరువు ఉన్న కేటగిరి అభ్యర్థులతో తలపడినందుకు వివిధ దేశాల క్రీడాకారులు ప్రతిభను అభినందించారు. ఇట్టి ఛాంపియన్ షిప్ కు పోచారం సోనిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్పాన్సర్ అందించినందుకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వరుసగా వెళ్లి ప్రతిసారి ఛాంపియన్ షిప్‌లో పథకాలు కొల్లగొడుతున్నందుకు ఆమె తల్లిదండ్రులు తక్కడపల్లి శ్యామల నర్సింగ్ రావు , గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించుకున్నారు.

## మెడికల్ కాలేజీకి మృతదేహం అప్పగింత



మృతదేహం అప్పగిస్తున్న కుటుంబీకులు

నవతెలంగాణ-బోధన్

బోధన్‌కు చెందిన కమల మృతిచెందడంతో ఆమె మృతదేహాన్ని ప్రయోగాల కోసం జిల్లా మెడికల్ కాలేజీకి ప్రయోగాల నిమిత్తం అప్పగించి సమాజం పట్ల తమ బాధ్యతను చాటుకున్నారు కుటుంబీకులు. వివరాల్లోకి వెళ్తే.. బోధన్ పట్టణానికి చెందిన కమల (65) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందారు. కాగా పదిహేను రోజుల ముందే తన కూతుర్లు స్వర్ణలత, హేమలతకు తన మరణానంతరం తన మృతదేహాన్ని ప్రయోగశాలకి ఇవ్వాలని కోరడంతో వారు తల్లి కమల మృతదేహాన్ని రెడ్ క్రాస్ నిజామాబాద్ జిల్లా శాఖ ద్వారా ప్రయోగశాల ప్రొఫెసర్ రవీనా పాల్ , ప్రొఫెసర్ డా.బాల్ రాజ్‌కు అప్పగించారు. ఇప్పటివరకు రెడ్ క్రాస్ ద్వారా 14 మృతదేహాలని ప్రభుత్వ కళాశాలకు అందజేసినట్టు రెడ్‌క్రాస్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్ , మృతురాలు కమల కూతుర్లు స్వర్ణ లతా గోపి , హేమలత కృష్ణ బంధువులు పాల్గొన్నారు.

## టపాసుల విక్రయానికి సిద్ధం

- పాలిటెక్నిక్ మైదానంలో క్రాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు



ముమ్మరంగా స్టాళ్ల ఏర్పాటు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లాలో జీరో మాల్ డంప్ అయిందని, పాత తుస్సు పటాకులు వెల్లువలా వచ్చాయని ఆరోపణలు వ్యక్తమవుతున్న వేళ.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ మైదానంలో టాపాసుల విక్రయానికి సర్వం సిద్ధమైంది. క్రాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు చేశారు. కాగా వినియోగదారులను ఆకర్షించేందుకు లక్కీ డ్రా పేరిట ఆఫర్‌లు ప్రకటిస్తుండటం గమనార్హం. ఇందుకోసం నగరంలోని ప్రధాన కూడళ్లల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

## ప్రజలు చైతన్యవంతమైతేనే
# లింగనిర్ధారణ పరీక్షలకు అడ్డుకట్ట

- కొందరు వైద్యుల డబ్బుల కక్కుర్తితోనే టెస్టులు
- ఆస్పత్రులను సీజ్ చేస్తున్నా.. చట్టాలలోని లుసుగులతో మళ్లీ తెరిపించుకుంటున్నారు
- డీఎంఅండ్‌హెచ్‌వో చంద్రశేఖర్



మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌వో చంద్రశేఖర్

నవతెలంగాణ-కామారెడ్డి

లింగ నిర్ధారణ చేస్తున్న వారిని అరికట్టాలంటే ప్రజల్లో మార్పు రావాలని కామారెడ్డి డిఎంహెచ్‌ఓ చంద్రశేఖర్ అన్నారు. లింగ నిర్ధారణ కేసుల విషయంపై సోమవారం జిల్లా డిఎంహెచ్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎంహెచ్వో మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో 29 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయన్నారు. కొందరు వైద్యులు డబ్బులకు కక్కుర్తిపడి స్కానింగ్ సెంటర్లో స్కానింగ్ చేసి పుట్టబోయేది ఆడా మగా అనే విషయాలని చెప్తున్నారని తెలిపారు. 2021 సంవత్సరంలో కౌసల్య ఆసుపత్రిలో లింగ నిర్ధారణ చేస్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్టు తెలిపారు. 2024 సంవత్సరం ఏప్రిల్ మే నెలలో సమన్విత ఆసుపత్రిలో బాలికను విక్రయించినట్లు ఫిర్యాదు రావడంతో విచారణ చేసి ఆసుపత్రిని సీజ్ చేసినట్టు తెలిపారు. ఆస్పత్రి యజమానులు చట్టంలోని లుసుగులను ఆసరాగా చేసుకుని తిరిగి ఆస్పత్రిని ప్రారంభించుకున్నారన్నారు.

ఈనెల 25న రెండు స్కానింగ్ మిషన్లు సీజ్ చేసిన విషయంలో ఇట్టం నడిపి సిద్దిరాములు ఆయన దగ్గర పనిచేసే పృథ్వీలకు నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు. సీజ్ చేసిన మిషన్లలో ఒక మిషన్ సిద్దిరాముల కొడుకు డాక్టర్ ఇట్టం ప్రవీణ్ కుమార్ పేరిట రిజిస్ట్రేషన్ అయి ఉందని, మరొక మిషన్ ఎవరి పేరున ఉందో విచారణ చేస్తున్నామన్నారు. లైసెన్స్ ఉన్నవారు మాత్రమే ఈ మిషిన్లు ఉపయోగించవలసి ఉంటుందని తెలిపారు. రాజంపేటలో లింగ నిర్ధారణ ఘటనపై విచారణ జరుగుతుందని పేర్కొన్నారు. సిద్దరాములు వద్ద పనిచేసేవాళ్లే మొబైల్ టీమ్‌గా ఏర్పాటై ఈ పనులు చేస్తున్నారన్నారు. లింగ నిర్ధారణ కేసులను కట్టడి చేయడంలో వైద్యశాఖ లోపం ఉందని పలువురు విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ లింగ నిర్ధారణ విషయంలో తమ శాఖ పరంగా ఎలాంటి లోపం లేదన్నారు. ప్రజల్లో మార్పు రావాలని అన్నిటికీ మూలమైన స్త్రీని జన్మించకుండా ఉండాలని చూసే ప్రజల్లో మార్పు వస్తే ఈ లింగ నిర్ధారణ కేసులు ఉండవన్నారు.

**పిఎంపి ఆర్ఎంపీలను విచారిస్తున్న అధికారులు**

కామారెడ్డి జిల్లాలో పలు ఆసుపత్రులలో లింగ నిర్ధారణ జరిగిన విషయాలపై కామారెడ్డి పరిధిలోని ఆర్ఎంపి పి.ఎం.పి లను విచారణ చేస్తున్నామని తెలిపారు. 12 మందిని ఇప్పటివరకు విచారించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్రప్రభుత్వ అధికారి సుమిత్ర నాయక్, పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తదితరులున్నారు.

# నేడు బీసీ కమిషన్ రాక.. ప్రజాభిప్రాయ సేకరణ

- కలెక్టరేట్‌లో ఉదయం 10 నుంచి 4 గంటల వరకు అభిప్రాయ సేకరణ
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను సేకరించేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుల బృందం ఈ నెల 29న (మంగళవారం) నిజామాబాద్ కు విచ్చేస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం తెలిపారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోని తెలంగాణ బీసీ కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిజామాబాద్ జిల్లాకు చెందిన వారు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తమ అభిప్రాయాలను కమిషన్ కు తెలియజేయవచ్చని కలెక్టర్ సూచించారు. నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ తో పాటు ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించవచ్చని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు.

## రెచ్చగొట్టడమే తప్ప సూచనలేవి..?

- కేటీఆర్ జైలుకు పోవడం ఖాయం
- బీజేపీతో బీఆర్ఎస్‌కు చీకటి ఒప్పందం
- ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఒకపక్క రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. బీఆర్ఎస్ అధినేత అసెంబ్లీకి రాకుండా మంచి సూచనలు సలహాలు ఇవ్వకుండా ప్రజలను రెచ్చగొట్టే పనులు చేస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి విమర్శించారు. కాళేశ్వరం, గొర్ల పంపిణీ, చేపల పంపిణీ, ఇతరత్రా వాటిలో చేసిన గోల్ మాల్ కు కేటీఆర్ జైలు పాలు కాక తప్పదని జోస్యం పలికారు. ఇందల్‌వాయి మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బిజెపితో చీకటి ఒప్పందం బీఆర్ఎస్ చేస్తుందని దానిలో భాగంగానే లోక్‌సభ ఎన్నికల్లో రెండు సీట్లు గెలిపించవలసిన బిజెపి 8 సీట్లు కైవాసం చేసుకోవడంలో బీఆర్ఎస్ కీలకపాత్ర పోషించిందని విమర్శించారు. కెసిఆర్ కూతురు లిక్కర్ కేసులో ఇరుక్కుని ఆరు నెలలు జైల్లో ఉన్నారని, అది మరవకముందే హైదరాబాద్ నగరంలో రేవ్ పార్టీల పేరుతో మాదక ద్రవ్యాల వినియోగం పెరిగిందన్నారు. మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి గులాం గిరి వదలాలని, కాళేశ్వరంలో నీ పాత్ర కూడా బహిర్గతం అవుతుందని అన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి




నవతెలంగాణ-ఏర్గట్ల

మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఏర్గట్ల ఏఎస్సై లక్ష్మణ్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన గాండ్ల నాగయ్య (45) తన ఎక్సెల్ వాహనంపై బట్టాపూర్ నుండి ఏర్గట్లకు వస్తుండగా, బట్టాపూర్ గ్రామానికి చెందిన బాలె శ్రీనివాస్ కారు ఢీ కొనడంతో నాగయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని అన్నారు.

## సస్పెన్షన్ ఎత్తివేసే వరకు పోరు

- బెటాలియన్ కానిస్టేబుల్స్ ర్యాలీ



ర్యాలీ చేపట్టిన బెటాలియన్ పోలీసులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సమస్యల సాధన కోసం ఆందోళన చేసిన కానిస్టేబుళ్లను అధికారులు సస్పెండ్ చేయడం తగదని, వారి సస్పెన్షన్ను ఎత్తివేసే వరకు అందోళన కొనసాగిస్తామని డిచ్‌పల్లిలోని 7వ బెటాలియన్ కానిస్టేబుళ్లు స్పష్టం చేశారు. సోమవారం ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలని, సస్పెండ్ చేసిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పరిపాలనా భవనం చేరుకుని ఇంచార్జీ కమాండెంట్ ఎంఐ సురేష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కానిస్టేబుళ్లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒకే పోలీస్ వ్యవస్థను అమలు చేయాలన్నారు. తమ సమస్యలపై కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తే వారి భర్తలను సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజమని ప్రశ్నించారు. వెంటనే రాష్ట్రవ్యాప్తంగా వివిధ బెటాలియన్లలో సస్పెండ్ చేసిన 39 మంది కానిస్టేబుళ్ల ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## డెంగ్యూతో యువకుడి మృతి




నవతెలంగాణ-ధర్పల్లి

మండల కేంద్రానికి చెందిన మూడవత్ ప్రవీణ్ (21) డెంగ్యూతో చికిత్స పొందుతూ హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం.. ప్రవీణ్‌కు వారంరోజుల క్రితం జ్వరం రావడంతో మండలంలోని మైలారంలోని ఆర్ఎంపీ వద్దకు వెళ్లగా.. ఇంజెక్షన్ ఇచ్చినట్లు తెలిసింది. అదే రోజు ఇంటికి వచ్చిన ప్రవీణ్ రక్తపు వాంతి చేసుకోవడంతో హుటాహుటిన కుటుంబీకులు మండల కేంద్రములోని నక్షత్ర ఆసుపత్రికి వారి సూచన మేరకు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు. డెంగ్యూ జ్వరం ద్వారా ఎర్ర రక్త కణాలు క్షీణించి మృతి చెందినట్లు తెలిసింది. అందరితో కలివిడిగా ఉండే యువకుడు ఉన్నట్టుండి మృతి చెందడంతో స్థానికంగా విషాదం నింపింది.

## ఓలా షోరూంపై దాడి

- బైక్ కొన్న ఐదునెలలకు రిపేర్.. సర్వీసింగ్‌కు ఇచ్చినా ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం



రాయితో దాడిచేయడంతో పగిలిన అద్దం

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎలక్ట్రానిక్ బైక్ ఓలాపై వినియోగదారుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. కొనుగోలు చేసి ఐదు నెలలు గడవకముందే చెడిపోయిందని, సర్వీసింగ్ కోసం ఇస్తే ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ నగరంలోని వినాయక్‌నగర్‌లో గల షోరూంపై దాడి చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బైకుల సర్వీసింగ్ కోసం ఇద్దరు కస్టమర్లు షోరూమ్‌కు వచ్చారు. బండి కొని సుమారు 5 నెలలు కాకముందే చెడిపోయిందని, సర్వీసింగ్ కోసం ఇస్తే ఇబ్బంది పెడుతున్నారని నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈక్రమంలో మాటామాటా పెరగడంతో గొడవకు దారితీసింది. దీంతో ఓ కస్టమర్ ఆగ్రహంతో రాయి విసిరి షోరూం అద్దాలను ధ్వంసం చేశాడు. విషయం తెలుసుకున్న నాలుగో టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఫిర్యాదు వస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
మంగళవారం | అక్టోబర్ 29, 2024 | www.navatelangana.com


## ఎల్లమ్మ గుట్టలో చోరీ

- రెండు లక్షల నగదు, 8 తులాల బంగారం మాయం

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

నగరంలోని నాలుగో పోలీస్‌స్టేషన్ పరిధిలో గల ఎల్లమ్మగుట్ట రైల్వే ట్రాక్ పక్కన ఉన్న ప్రాంతంలో గత అర్ధరాత్రి ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. సలంద్ర రాములు అనే వ్యక్తి ఇంట్లో అర్ధరాత్రి 2 గంటలకు ఎవరూ లేని సమయంలో ఓ యువకుడు ఇంటి లోపలికి చొరబడి, రాడ్డు సహాయంతో ఇంటికి వేసిన తలాన్ని పగులగొట్టాడు. ఇంటి లోపల ఉన్న రెండు లక్షల నగదు, ఎనిమిది తులాల బంగారం దొంగతనం చేసినట్టుగా బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. సదరు బాధితుడు వెంటనే పోలీసులను ఆశ్రయించారు. వెంటనే నాలుగవ టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థలంలో సందర్శించి విచారణ మొదలుపెట్టారు. బాధితుడు సలంద్ర రాములు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి

**నవతెలంగాణ-మెండోరా**


రికార్డులను పరిశీలిస్తున్న మండల విద్యాధికారి

మండలంలోని బుస్సాపూర్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి శ్రీనివాస్ సోమవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రిజిస్టర్లను, రికార్డులను ఆయన తనిఖీ చేసి విద్యార్థుల చదువు సామర్థ్యాలను పరీక్షించారు. ఉపాధ్యాయులకు తగు సూచనలను సలహాలను ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయులు మండల విద్యాధికారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శమంత, ఉపాధ్యాయులు ఓ.రమేష్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## పండ్లను విక్రయించే బండ్లకు నిప్పు పెట్టిన దుండగులు

- శివాజీనగర్‌లో ఘటన


కాలిపోయిన తోపుడు బండ్లు

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

నిజామాబాద్ నగరంలోని శివాజీనగర్‌లో గుర్తు తెలియని దుండగులు తోపుడు బండ్లకు నిప్పుపెట్టి దహనం చేశారు. ఈ ఘటన సోమవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పండ్లను, కూరగాయలను విక్రయించే చిరు వ్యాపారులు తమ తోపుడు బండ్లను స్థానికంగా శంకర్ భవన్ స్కూల్ వద్ద రాత్రిపూట నిలిపి ఉంచుతున్నారు. ఆదివారం రాత్రి అగంతకులు బండ్లకు నిప్పుపెట్టి కాల్చేశారు. ఉదయం వ్యాపారులు శివాజీనగర్ వద్ద తమకు ఉపాధి ఇచ్చే పండ్ల బండ్లను కాల్చివేశారని తెలిసి కన్నీరుమున్నీరయ్యారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తే దుండగులను గుర్తించే వీలుంది.

## మార్కెట్‌కు వెళ్లివస్తూ..

## గుండెపోటుతో వివాహిత హఠాన్మరణం

**నవతెలంగాణ-బోధన్**



సాలూర మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన కేవళబాయి (48) అనే వివాహిత ఆదివారం బోధన్ మార్కెట్‌కు వెళ్లి సరుకులు కొనుగోలు చేశారు. అనంతరం ఆమె బోధన్ నుంచి సాలూరకు సరుకులు తీసుకుని ఆటోలో వస్తుండగా నాగన్‌పల్లి వద్ద ఆటోలోనే ఫిట్స్‌తో పాటు గుండెపోటు వచ్చి అక్కడికక్కడే మృతి చెందిందని స్థానికులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ గుండెపోటుతో హఠాన్మరణం చెందడంతో కాలనీవాసులు బాధపడుతున్నారు. మృతురాలికి భర్త, కూతురు ఉన్నారు. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని దళిత సంఘాల నాయకులు కోరుతున్నారు.

## పొతంగల్ ఎంఈఓకు ఆత్మీయ సన్మానం


ఎంఈఓను సన్మానిస్తున్న గ్రామ విద్యావంతులు

**నవతెలంగాణ-పొతంగల్**

మండల కేంద్రంలో నూతనంగా మండల ఎంఈఓగా విచ్చేసిన ఎల్.శంకర్‌కు గ్రామ విద్యావంతులు ఆత్మీయ సన్మానం చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిఎం శ్రీకు ఎన్నికైనందున ప్రధానోపాధ్యాయులు సాయిలు కూడా సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. మండలంలో ఉన్న పాఠశాలలో మారుతున్న విద్యావ్యవస్థకు అనుగుణంగా నాణ్యమైన విద్య మౌలికవసతులు కల్పించి మోడల్ ఐకాన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. మండల నాయకుల, తల్లిదండ్రుల, విద్యావంతుల, ఉపాధ్యాయుల సహకారం కూడా కావాలని తెలిపారు. జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సాయిలు మాట్లాడుతూ.. తమ పాఠశాల పిఎంశ్రీ జాబితాలో ఉండడం సంతోషంగా ఉన్నదని, దానికనుగుణంగా పాఠశాలను తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగనాథ్ యాంకరింగ్ చేశారు. తాజా మాజీ సర్పంచ్ వర్ని శంకర్, రిటైర్డ్ ఈఓ గంగాధర్, సాయరెడ్డి (కల్లూరు), పులికంటి పీరాజీ, లక్ష్మన్ కుమార్, ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టపాసులు విక్రయించేవారు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి

- ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి


మాట్లాడుతున్న ఎస్సై వంశీకృష్ణారెడ్డి

**నవతెలంగాణ-ఎడపల్లి**

దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల దుకాణదారులు తప్పకుండా సంబంధిత డివిజనల్ పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణరెడ్డి మాట్లాడుతూ.. టపాకాయల దుకాణదారులు తప్పకుండా నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. దుకాణ సముదాయాల వద్ద మంటలకు సంబంధించిన జాగ్రత్తలను తప్పక పాటించాలని ఆయన అన్నారు. టపాకాయల దుకాణాల దగ్గర తప్పనిసరిగా నీరు, ఇసుక అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఇలియాస్, పోలీస్ సిబ్బందితో పాటు టపాసుల విక్రయించే చిరువ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కమిషన్‌కు సమస్యలను విన్నవించాలి

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్

**నవతెలంగాణ-కంఠేశ్వర్**


మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న బీసీ కమిషన్‌కు అన్ని కుల సంఘం నాయకులు కలిసి తమ సమస్యలను విన్నవించుకోవాలని నిజామాబాద్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ తెలిపారు. సోమవారం బీసీ సంక్షేమ సంఘం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి నిజామాబాద్ నగరంలోని నూతన కలెక్టరేట్ భవనంలో బీసీ కమిషన్ సభ్యులు బిసి కులస్తులను కలవనున్నామన్నారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ సభ్యులకు ప్రతి బీసీ కుల సోదరులు కలిసి తమ తమ సమస్యలను తమ తమ డిమాండ్లను విన్నవించుకోవాలని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో బీసీల విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయ సామాజిక స్థితిగతులను రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ సంఘాలు తమ తమ డిమాండ్లను సమస్యలను వినతి పత్రాల ద్వారా కమిషన్ దృష్టికి తీసుకువెళ్లాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం బీసీ కమిషన్ చేసే పర్యటన అత్యంత కీలకమైనదని, ఈ పర్యటన ద్వారానే మన బీసీ కులగణన జరిగి స్థానిక సంస్థల్లో విద్యా ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు మనమెంతో మనకు అంత వాటా రానున్నవని మరో రాష్ట్ర నాయకులు ఆకుల ప్రసాద్ అన్నారు. మనకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు రావాలంటే బీసీ కమిషన్‌కు మన సమస్యలను మన డిమాండ్లను తెలుపుకోవాలని నరాల సుధాకర్ అన్నారు. ఈ పర్యటనలో బీసీ మేధావులు ఉద్యోగులు, విద్యార్థులు, యువజన మహిళ, ప్రతి కుల సంఘం నాయకులు పాల్గొని తమ సమస్యలను పత్రాలు రాసుకొని ఆరు జిరాక్స్ సెట్లను తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, పోల్కం గంగాకిషన్, దర్శనం దేవేందర్, కరిపే రవిందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత, రంగన్న, చంద్రకాంత్, సంజీవి, సాయి బసవ, లక్ష్మీనారాయణ రాజు, సుదర్శన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కమిటీలో

# బోధన్ వాసులకు చోటు

**నవతెలంగాణ-బోధన్**


మాట్లాడుతున్న ఏశాల గంగాధర్

ఎన్.పీ.ఆర్.డీ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కమిటీలో బోధన్ వాసులకు చోటు కల్పించారు. ఈ నెల 25, 26వ తేదీలలో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర మహాసభలలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సోమవారం పెంటాఖుర్దు గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు వివరాలు వెల్లడిస్తూ మాట్లాడారు. రాష్ట్ర కమిటీలో 75 మందితో కొత్తగా ఎన్నుకున్నారని జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు రాములు తెలిపారు. ఆఫీస్ బేరర్లు 23 మంది, రాష్ట్ర కమిటీకి నిజామాబాద్ జిల్లా నుంచి గంగాధర్, గైని రాములు, కవితారెడ్డిని తీసుకున్నట్లు తెలిపారు. వికలాంగుల డిమాండ్ల సాధనకై తమవంతు ఉద్యమాలను చేపడతామని నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నజీర్, గంగారాం పటేల్, మైలారం భీమ్రావు, ముత్తేవార్ సాయినాథ్, జైరామ్, సోనీ, కురుమ రాధాబాయి, లక్ష్మి, ఈశ్వర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లో ప్రసవాలు

**నవతెలంగాణ-కంఠేశ్వర్/బోధన్**


బోధన్ : అంబులెన్స్‌లో ప్రసవం అయిన అంజలి

నగరంలోని సారంగాపూర్‌కు చెందిన శివానీ అనే మహిళకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటినా అంబులెన్స్‌కు సమాచారాన్ని అందించారు. ఆదివారం రాత్రి శివానీని అంబులెన్స్‌లో నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్తున్న క్రమంలో పురిటి నొప్పులు అధికం కావడంతో అంబులెన్స్ సిబ్బంది శివ, దినేష్ శివానీకి ప్రసవం చేశారు. శివాని పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని తెలిపారు. తమ బిడ్డకు ప్రసవం చేసిన 108 అంబు లెన్స్ సిబ్బందికి శివాని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

**బోధన్ :** బోధన్ పట్టణానికి చెందిన గర్భిణీ అంజలి (24) ప్రసవం కోసం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరగా కాన్పు కాకపోవడంతో ఆమెను 108 అంబులెన్స్‌లో నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేశారు. అయితే మార్గమధ్యలోనే గర్భిణి అంజలికి పురిటినొప్పులు అధికం కావడంతో అంబులెన్స్‌లోనే ఈఎంటీ రాధాకృష్ణ డెలివరీ చేశారు. పుట్టిన పాప, తల్లీ క్షేమంగా ఉన్నారని పైలట్ నాగరాజు తెలిపారు.

# ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు చేయాలి

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**


తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు పెండింగ్ డీఎలను తక్షణమే విడుదల చేయాలని, పిఆర్సి కమిటీ రిపోర్ట్ తెప్పించుకొని, అమలు చేయాలని, ఈ-కుబేర్ పెండింగ్ బిల్లులు మంజూరును వెంటనే అమలు చేయాలన్న డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ ఆంజనేయులుకు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు కిషన్ మాట్లాడుతూ.. అధికారం చేపట్టిన ఆరునెలల కాలంలో ఓల్డ్ పెన్షన్ తీసుకురావడం, 317 జీవో రద్దు చేసి స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు పంపేందుకు చర్యలు తీసుకుంటామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి పది నెలల కాలం గడిచిపోతున్నా ఇచ్చిన హామీల అమలుకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కానీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ కేవలం ఒక డిఏ మాత్రమే ఇవ్వటమనేది ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు తీవ్ర అసంతృప్తికి లోను చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యకు నిరసనగా తపస్ పిలుపు మేరకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి శంకర్‌గౌడ్, గుండోజి రవీందర్, మాసం శ్రీనివాస్‌గౌడ్, రవి, సాంబార్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

**నవతెలంగాణ-మోపాల్**


టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల పశువైద్య అధికారి డా.కె.బాబురావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు (459) పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది భాస్కర్, శ్రీనివాస్, సత్యలింగం, సజ్జద్, గోపాలమిత్ర యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 29 కెటగిరిలో నేషనల్‌లో గోల్డ్ మెడల్

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

ఈనెల 26 నుంచి 28న వికారాబాద్‌లో జరిగిన అండర్ 14 గర్ల్స్ ఎస్‌జిఎఫ్ నేషనల్ సెలక్షన్స్‌లో అండర్ 29 వెయిట్ కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించి, నవంబర్ 7 నుంచి 12 తేదీల్లో జరగబోయే ఎస్‌జిఎఫ్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌కు సెలెక్ట్ అయిన తైక్వాండో క్రీడాకారిని సాయిప్రసన్నను అమెచ్యూర్ తైక్వాండో చైర్మన్ బసవ లక్ష్మీనరసయ్య, జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ వినాయక్‌నగర్‌లోని బసవ గార్డెన్‌లో అభినందించారు. మధ్యప్రదేశ్‌లోని నవంబర్ 7 నుంచి 12న జరిగే జాతీయస్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొననున్నారు.

## 30న సబ్ జూనియర్ గర్ల్స్ హ్యాండ్‌బాల్ సెలక్షన్స్



**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఆదేశాల మేరకు ఈనెల 30న జెడ్పీహెచ్ఎస్ కల్లెడి స్కూల్ నందు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల సబ్ జూనియర్ గర్ల్స్ హ్యాండ్ బాల్స్ సెలక్షన్స్‌ను నిర్వహించామని జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గంగ మోహన్ చక్రు, ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్ తెలిపారు. ఈ ప్రక్రియలో ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 2,3,4 తేదీల్లో ఆసిఫాబాద్‌లో జరగబోయే 38వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ గర్ల్స్ హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొననున్నారు. పాల్గొనే క్రీడాకారులు 01.01.2009 నుంచి 01.01.2011 మధ్య జన్మించిన వారై ఉండాలని, వారు జనన ధ్రువీకరణ పత్రాలతో జెడ్పీహెచ్ఎస్ కల్లడి స్కూల్ నందు ఈనెల 30న ఉదయం 10 గంటలకు ఉంటుందని నమోదు చేసుకునే వారు జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం కోశాధికారి గట్టడి రాజేష్‌కు నెంబర్ 9642535535, 9440441757ను సంప్రదించాలని సూచించారు.

## రూ.5 వేల కోసం హత్యాయత్నం

- అప్పుగా ఇచ్చిన డబ్బులు అడిగినందుకు కత్తితో దాడి

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

చేబదులుగా తీసుకున్న ఐదు వేల రూపాయలను తిరిగి ఇవ్వాలని అడిగితే.. కత్తితో దాడి చేసి హత్యాయత్నం చేశాడో నిందితుడు. ఈ ఘటన నగరంలోని మూడవ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం పట్టపగలు నడిరోడ్డుపై తీవ్ర కలకలం రేపింది. నగరంలోని దుబ్బ ప్రాంతానికి చెందిన విశ్వనాథ్ అనే వ్యక్తిని అదే ప్రాంతానికి చెందిన భాస్కర్ అనే వ్యక్తి కత్తితో పొడిచి గాయపరిచాడు. ఈ ఘటన నగరంలోని మూడో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివాజీ చౌక్ వద్ద జరిగింది. కత్తిపోట్లలో గాయపడిన విశ్వనాథ్‌కు తీవ్రంగా రక్తస్రావమైంది. క్షతగాత్రుడిని పోలీసులు చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కత్తిపోట్ల ఘటనలో బాధితుడు విశ్వనాథ్‌కు నిందితుడు భాస్కర్ రూ.5వేలు బాకీ ఉన్నాడు. ఆ డబ్బులు తిరిగి ఇవ్వాలని భాస్కర్‌పై విశ్వనాథ్ ఒత్తిడి చేయడంతో దీన్ని మనసులో పెట్టుకుని కోపంతో భాస్కర్ విశ్వనాథ్‌ను కత్తితో పొడిచి గాయపరిచినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన జరిగిన తర్వాత నిందితుడు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని పోలీసులు ధ్రువీకరించలేదు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. ఇటీవలి కాలంలో నగరంలో కత్తిపోట్ల ఘటనలు తరచూ నగర ప్రజలకు ఆందోళనకు గురిచేస్తున్నాయి.

## గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

- మంచి రాజకీయ నాయకుడిని కోల్పోయిన ఖాజాపూర్

**నవతెలంగాణ-బోధన్**



సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన చిద్రపు గంగాధర్ (53) ఆదివారం అర్ధరాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఎదలో నొప్పిగా ఉందని ఆదివారం ఆయన బోధన్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేసుకున్నారని ఆయన సన్నిహితులు తెలిపారు. వైద్య పరీక్షలలో ఎలాంటి లోపం లేకపోవడంతో తిరిగి ఖాజాపూర్‌కు కారులో వస్తుండగా నాగన్‌పల్లి వద్ద ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో హఠాన్మరణం చెందినట్లు పలువురు తెలిపారు. గంట ముందు వరకు తమతో కలివిడిగా ఉండి మాట్లాడిన వ్యక్తి ఆకస్మాత్తుగా మృతి చెందడంతో గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. మృతుడు చిద్రపు గంగాధర్ ఉప సర్పంచ్‌గా, సర్పంచ్‌గా పనిచేశారు. అలాగే ఆయన తల్లి చిద్రపు భాగీర్తబాయి కూడా సర్పంచ్‌గా పనిచేశారు. మృతుడు రాజకీయ నాయకుడిగా, మంచి రైతుగా పేరు సాధించారు. పలు రాజకీయ పార్టీల నాయకులు ఖాజాపూర్‌కు తరలివచ్చి ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు.

## అంతర్జాతీయ పోటీల్లో విద్యార్థికి కాంస్య పతకం


విద్యార్థిని అభినందిస్తున్న ప్రెసిడెన్సీ పాఠశాల బృందం

**నవతెలంగాణ-మోపాల్**

మోపాల్ గ్రామ శివారులో గల ప్రెసిడెన్సి ఉన్నత పాఠశాల నుంచి తాడూరి సాయి దీక్షిత్ అంతర్జాతీయ 'ఉష్' అనే ఆటలో పాల్గొని తన ప్రతిభ కనబరిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ ఆటలు యురేసియా దేశంలోని జార్జియాలో అక్టోబర్ 15.10.2024 నుంచి 25.10.2024 వరకు జరిగాయి. ఈ సందర్భంగా చైర్మన్ శమంత మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరిచినందున విద్యార్థి సాయి దీక్షిత్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ, అలాగే పాఠశాలకు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకువస్తూ ఇంకా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె కోరారు. అలాగే సాయిదీక్షిత్ చూపిన ప్రతిభను పాఠశాల డైరెక్టర్ నల్ల శ్రావ్య, పాఠశాల ప్రధానాచార్యులు పవన కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మణ్ ఉపాధ్యాయులు అభినందించారు.

## పి.వి.ఆర్.బ్రిక్స్ ప్రారంభోత్సవంలో నాయకులు

**నవతెలంగాణ-ఆర్మూర్**

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పొద్దుటూరు వినయ్‌రెడ్డి పట్టణంలోని కౌన్సిలర్ బ్యావత్ సాయికుమార్ తమ్ముడు బ్యావత్ ప్రవీణ్, క్రాంత్ పివిఆర్ బ్రిక్స్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ సంజయ్‌సింగ్ బబ్లూ, పవన్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ లింగగౌడ్, పట్టణ అధ్యక్షులు సాయిబాబాగౌడ్, కౌన్సిలర్లు రింగుల భూషణ్, శివ, వనం శేఖర్, ఫాయిామ్ భాయ్, జిమ్మి రవి, నదీమ్, ట్రైసిన్, మోయుసిన్, మహమూద్ అలీ, పట్టణ యూత్ అధ్యక్షులు విజయ్, దింపు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌డీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్‌గా చంద్రశేఖర్‌రెడ్డి

**నవతెలంగాణ-మోపాల్**

మండలంలోని బోర్గం పి సొసైటీ చైర్మన్, బ్యాంక్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి జిల్లా కేంద్ర బ్యాంక్ వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమ సొసైటీ చైర్మన్‌కు బ్యాంక్ వైస్ చైర్మన్‌గా ఎన్నిక కావడంతో సొసైటీ పరిధిలోని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## కార్యకర్తలకు దిశా నిర్దేశం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్


మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏ విధంగా పనిచేయాలనే విషయంపై సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ మరియు కోఆర్డినేషన్ కమిటీ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశం మేరకు కార్యకర్తలతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షుడు ఇమామ్, లక్ష్మణ్ ఠాగూర్, దివిటీ కిష్టయ్య, గంపల వెంకన్న, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్


ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ను హైదరాబాద్‌లో యాచారం తండా కాంగ్రెస్ నాయకులు సోమవారం కలిసారు. 15, 48 సర్వే నంబర్‌పై ఎమ్మెల్యేతో చర్చించినట్టు తెలిపారు. కార్యక్రమంలో సదాశివనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలోత్ సంగ్య నాయక్, మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ బాణోత్ గణేష్ నాయక్, యాచారం మాజీ ఎంపీటీసీ రాథోడ్ సురేందర్, జాత్రోత్ శంకర్ నాయక్, మాలోత్ లాల్‌సింగ్ నాయక్, విఠల్ నాయక్, మాలత్ ప్రేమ్ బానోత్ మోహన్ సింగ్ పరశురామ్ సర్దార్ శ్రీ రామ్ నాయక్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదారులు వారి సమస్యలపై రుణమాఫీ, భూ సమస్యలు, తదితర సమస్యలపై ఈ రోజు (64 ) అర్జీలను స్వీకరించారు. ఇందులో రెవిన్యూ 27, వ్యవసాయ శాఖ 9, పౌరసరఫరాలు 1, విద్యాశాఖ 1, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ 3, జిల్లా పంచాయతీ 10, రోడ్లు భవనాలు 1, విద్యుత్ శాఖ 1, మున్సిపల్ 7, జిల్లా గ్రామీణాభివృద్ధి 1, సర్వే ల్యాండ్ రికార్డు 2, జిల్లా సంక్షేమ అధికారి 1 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో ఉన్న వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని, వాటికి సమాధానాలు ఆయా అర్జీదారునికి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. గత వారం వరకు 18,360 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి 17,752 అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిష్కరించారని, 608 పెండింగులో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జడ్పీ సి.ఈ. ఓ. చందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


కామారెడ్డి: మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్


నిజాంసాగర్‌లో...

**నిజాంసాగర్:** మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని మండల రెవెన్యూ అధికారి బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని వివిధ శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నప్పటికీ ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని అన్నారు. ప్రజా సమస్యలపై నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలందరూ కూడా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఫిర్యాదు చేసిన సమస్యలపై తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్, మండల పంచాయతీ అధికారి అనిత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల నుంచి అప్రమత్తంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై లింబాద్రి

నవతెలంగాణ-పిట్లం

సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై లింబాద్రి అన్నారు. సోమవారం మండలంలోని బండాపల్లి గ్రామంలో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిచయము లేని కొత్త వ్యక్తులు మొబైల్‌కు ఫోన్ చేసి ఓటిపి చెప్పండి అని అడిగిన వారికి ఎట్టి పరిస్థితులలో ఓటిపి చెప్పవద్దని సూచించారు. బ్యాంకు నుండి మాట్లాడుతున్నామని మీ అకౌంటు సరిచేయాలని అకౌంట్ నంబర్ , డబ్బుల వివరాలు అడిగిన స్పందించవద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి నుండి బైకు పై బయలుదేరే ముందు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అప్పుడే ప్రమాదా సమయంలో ప్రాణాలను కాపాడుకోచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సాయిబాబా , విజయ్ గ్రామ ప్రజలు నగేష్ రెడ్డి , శ్రీకాంత్ , రాజు , గూల నడిపి సంఘ బోయి , సాయిలు , గంగారాం , గుంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## పనితీరు భేష్

నవతెలంగాణ-మద్నూర్


రైతులకు శనగ విత్తనాలు అందజేత

మద్నూర్ మండల కేంద్రంలోని ఎఫ్‌పీఓ రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయాన్ని జిల్లా నాబార్డ్ డిడిఎం డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ సందర్శించారు. ఎఫ్‌పిఓ పనితీరు పట్ల ప్రశంసించారు. సింగిల్ విండోలకు దీటుగా రైతు ఉత్పత్తిదారుల సంఘం కంపెనీ కొనసాగడం అభినందనీయమని అన్నారు. ఈ కంపెనీలో రైతులు సభ్యులుగా చేరితే విత్తనాలు గాని ఎరువులు గాని సరైన ధరలకు లభిస్తాయని రైతులు అవగాహనతో ఎఫ్‌పిఓ విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసుకోవడం సంతోషకరమని తెలిపారు. శనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ చాట్ల గోపాల్ అధికారులు సంఘం సభ్యులు వ్యవసాయదారులు పాల్గొన్నారు.

## మహిళలు కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

- పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ అరుణ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మహిళలు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ అరుణ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మహిళ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామాలలో బూత్ వార్డు, మండల కమిటీలు నిర్వహిస్తామన్నారు. రానున్న ఎన్నికల కోసం ప్రతి మహిళా కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు గుర్తు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారని గుర్తు చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ అరుణ, లిఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వాసవి గౌడ్‌లి కు ఎల్లారెడ్డి వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మారెడ్డి రజిత వెంకటరామిరెడ్డి శాలులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా దుకాణాల వ్యాపారులు అనుమతి తీసుకోవాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

దీపావళి పండగను పురస్కరించుకొని బాణాసంచా విక్రయించే వ్యాపారులు తప్పనిసరిగా పోలీస్, అగ్నిమాపక శాఖ అనుమతులు తీసుకోవాలని ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ అన్నారు. పట్టణ కేంద్రంలో టపాసులు విక్రయించే షాపుల యజమానులు తాత్కాలికంగా ఏర్పాటు చేసే షాపును జనావాసాలకు దూరంగా బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసుకోవాలని, అలాగే షాపుకు మరో షాపుకు మధ్య కొంత దూరం ఉండేటట్లు చూసుకోవాలని, అనుకోకుండా ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే నివారించడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా ఎవరైనా టపాసుల షాపులు ఏర్పాటు చేసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పశువులకు టీకాలు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని భవానిపేట్ గ్రామంలో సోమవారం పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసి పశువులకు గాలికుంటు నివారణా టీకాలు వేయించిట్టు పశువైద్యాధికారి హన జోనస్ తెలిపారు. గ్రామంలో 300 గేదెలకు గాలికుంటు టీకాలు వేశామన్నారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ పశువులు రోగాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తగా కచ్చితంగా గాలికుంటు టీకాలు పశువులకు వేయించుకోవాలన్నారు. గ్రామాల్లో ఒక రోజ ముందుగా టామ్ టామ్ నిర్వహిస్తున్నామన్నారు. పశువుల పెంపకం దారులు గేదెల పెంపకం దారులు మేత కోసం పశువులను ఉదయం వదలరాదని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రవి. గోపాల మిత్రులు హెజాజ్. రమేష్ మల్లేశం వెంకటి గ్రామ రైతులు తదితరులున్నారు.

## బాధితుని పరామర్శ

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తూర్పు రాజు కంటి ఆపరేషన్ చేయించుకోగా సోమవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఏఎంసి డైరెక్టర్ రఫ్, చింతకుంట కిషన్, బి పేట నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.7 లక్షల ఎల్‌వోసీ అందజేత

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని బానాపూర్ తండా వృద్ధురాలు ధరావత్ పంగిబాయ్‌కు సోమవారం ఎమ్మెల్యే అండగా నిలబడి చేయూతనందించారు. ఆమె గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఆర్థిక స్తోమత లేకపోవడంతో మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసింది. తాండవాసులు ఈ విషయమై ఎమ్మెల్యేకు సమాచారం అందించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మెరుగైన వైద్య చికిత్సల కోసం 7 లక్షల రూపాయల ఎల్‌ఓసిని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## టీజీఐ జేఏసీ జిల్లా స్టీరింగ్ కమిటీ ఏర్పాటు

- కో చైర్మన్‌గా సిహెచ్ అనిల్ కుమార్

నవతెలంగాణ-కామారెడ్డి

టిజిజి జెఎసి జిల్లా స్టీరింగ్ కమిటీ కో చైర్మన్ గా సిహెచ్ అనిల్ కుమార్ ను సోమవారం ఎన్నుకున్నారు. రాష్ట్ర టీ ఈ జి జె ఏ సి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవనంలో టి ఇ జి జె ఎ సి కామారెడ్డి జిల్లా భాగస్వామ్య సంఘాల సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో కామరెడ్డి జిల్లా జేఏసీ స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేశారు. టి ఇ జి జె ఎ సి జిల్లా చైర్మన్ ఎస్ వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ దేవేందర్, సహాయ కార్యదర్శిగా కుశాల్, కో చైర్మన్గా సిహెచ్ అనిల్ కుమార్, ఏ సాయిలు, బి ప్రేమ్ కుమార్, జై హనుమంత్ రెడ్డి, బి రాజు, ముజీబ్ బుద్దిన్, డాక్టర్ నిజాం, బి దేవుల, నెట్టు విట్టల్ రావు,డిప్యూటీ కార్యదర్శులుగా బి సాయిలు, బి సాయి రెడ్డి, కే ఎల్లారెడ్డి, వైస్ చైర్మన్ గా బి పూర్ణచందర్, ఎండి బషీర్, అంబీర్ మనోహర్ రావు, ఫైనాన్స్ సెక్రటరీగా ఏం చక్రధర్, పబ్లిసిటీ సెక్రటరీగా ఎస్ భూమయ్యతో ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

## రైతుల సౌకార్యార్థం కొనుగోలు కేంద్రాలను

# అన్నదాతలు ఉపయోగించుకోవాలి

- పలుచోట్ల ప్రారంభించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/ నవీపేట్

రైతుల సౌకార్యార్థం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, కావున రైతులు ఉపయోగించుకొని మద్దతు ధర పొందాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల కొనుగోలు కేంద్రాలను సోమవారం అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. ఎల్లారెడ్డి మండల పరిధిలోని సోమార్ పేట్, కొక్కొండ గ్రామాలలో నూతన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబాతో కలిసి పిఏసిఎస్ చైర్మన్ ఏగుల నర్సింలు ప్రారంభించారు. రైతుల విజ్ఞప్తి మేరకు వారి సౌకర్యార్థం మండలంలోని సోమార్పేట్,కొక్కొండ, సాతెల్లి గ్రామాలలో నూతన కొనుగోలు కేంద్రాలను మంజూరు చేయించామని అన్నారు. అనంతరం గ్రామ రైతులు నూతన కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి కృషిచేసిన పాలకవర్గ నాయకులకు శాలువాతో సన్మానించి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బాలరాజు,నారాయణ, సూర్య ప్రకాష్, కార్యదర్శి విశ్వనాథం, మాజీ సర్పంచులు, రైతులు అంజా గౌడ్, హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నవీపేట్: కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన చైర్మన్

**నవీపేట్:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాన్లు, తహసిల్దార్ వెంకటరమణతో కలిసి సోమవారం ప్రారంభించారు. మండలంలోని నాలేశ్వర్, నిజాంపూర్, బినోల, లింగాపూర్, జన్నేపల్లి,మోకన్ పల్లి, నారాయణపూర్, ధర్మారం, అనంతగిరి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ హన్మాన్లు మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలు, సాధారణ గ్రేడ్ కు 2300 అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500 బోనస్ క్వింటాల్ డబ్బులతో సహా చెల్లించాలని కోరారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆలస్యం కావడంతో ధాన్యం త్వరితగతిన రైస్ మిల్లులలో పంపి బిల్లులు చెల్లే విధంగా చూడాలని స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగిటి రామచందర్, సొసైటీ వైస్ చైర్మన్ బాబర్, డైరెక్టర్లు విజయ్, అంజాగౌడ్, గంగాధర్, బాలచందర్, రమణ రావు మరియు కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్మశానవాటిక పెండింగ్ పనులను పూర్తి చేయాలి

- మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణంలో పెండింగ్ లో ఉన్న స్మశాన వాటిక నిర్మాణ పనులను త్వరితంగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్ ఆదేశించారు. సోమవారం నాడు ఏ ఈ వినోద్ తో కలిసి స్మశాన వాటిక పనులను పరిశీలించారు. ఎల్లారెడ్డి పట్టణంలో 1406 సర్వే నంబర్ లో 2 ఎకరాల స్థలంలో 2 కోట్ల వ్యయంతో స్మశాన వాటిక పనులు స్థానిక మున్సిపల్ వారి ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఎల్లారెడ్డి పట్టణంలో స్మశాన వాటిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని కులసంఘలకు ప్రత్యేక స్థలాలు ఉండగా...మిగితా వారికి స్థలాలు లేక పోవడంతో చెరువుల వద్ద శిఖం భూముల వద్ద దహన సంస్కారాలు చేస్తున్నారని, ప్రస్తుతం పట్టణ ప్రజల సౌకర్యాలకు అనుగుణంగా పనులు కొనసాగుతున్నాయని స్మశాన వాటికలో రెండు షెడ్లు, దహన సంస్కారాలు వీక్షించడానికి గ్యాలరీ, దింపుడు కళ్ళెం కు ప్రత్యేక షెడ్డు, స్నానపు గదుల నిర్మాణం జరుగుతున్నాయి. గత కొంత కాలంగా పనులు నిలిచి పోవడంతో,.చైర్మన్ అధ్వర్యంలో బృందం పరిశీలించింది. స్మశాన వాటిక కు వెళ్ళే దారి ఇంక నిర్మాణం నోచుకోలేదు, గ్రీనరీ , ఇతర పనులు పెండింగ్ లో ఉన్నాయి. ఈ పనులన్నింటినీ యుద్ధప్రాతిదికన పూర్తి చేయాలని ఏ ఈ వినోద్ ను చైర్మన్ ఆదేశించారు. పనులు పూర్తి అయిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ చేతుల మీదుగా ప్రారంభం చేయిస్తామని చైర్మన్ తెలిపారు. ఆయన వెంట కౌన్సిలర్ నీలకంఠం, మాజీ వైస్ ఎంపిపి నునుగొండ శ్రీనివాస్, గాదె తిరుపతి, పోచయ్య, మున్సిపల్ సిబ్బంది సంతోష్ తదితరులు పాల్గొన్నారు


పనులు పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

## ఇష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలకు..

- జిల్లా ఇంటర్ నోడల్ అధికారి సలాం


మాట్లాడుతున్న జిల్లా ఇంటర్ నోడల్ అధికారి సలాం

నవతెలంగాణ-గాంధారి

విద్యార్థులు కష్టపడి చదవడం కన్నా ఇష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని జిల్లా ఇంటర్ నోడల్ ఆఫీసర్ షేక్ సలాం పిలుపునిచ్చారు. సోమవారం గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గడ్డం గంగారాం అధ్యక్షతన జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయులు సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు కళాశాలకు పంపించాలని కోరారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులు మంచి ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు. ప్రిన్సిపాల్ గంగారాం మాట్లాడుతూ తన విద్యార్థి దశ నుండి ప్రిన్సిపాల్ అయ్యే వరకు జీవితంలో అనుభవించిన అంశాలను తెలియజేశారు. తల్లిదండ్రుల్లో చదువు పట్లు మార్పు రావాలని తమ పిల్లలు రోజు కాలేజీకి వెళ్తున్నారో లేదో గమనిస్తు ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో పలువురు విద్యార్థులు తాము కళాశాలకు రావడానికి ఎదుర్కొన్న సమస్యలు వివరించారు. పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లల బాగోగులకు పట్టించుకుంటూ, చదువు పట్ల శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అధ్యాపకులు రాజుగోపాల్, లక్ష్మన్ శ్రీధర్, విజయకుమార్, రమేష్, వెంకటస్వామి, సరిత, సంజాత స్వప్న, రాజాకుమార్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా బీడీ కార్మికులకు జీవన భృతి అందించాలి

నవతెలంగాణ-దోమకొండ


మాట్లాడుతున్న బీయల్‌టీయూ నాయకులు

ఎలాంటి షరతులు లేకుండా బీడీ కార్మికులకు జీవన భృతి రూ.4016 అందించాలని బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ధ రాములు డిమాండ్ చేశారు. దోమకొండ మండల కేంద్రంలోని బీయల్‌టీయూ పార్టీ నాయకులు, బీడీ కార్మికుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్కరి 4016,రూ.ల జీవన భృతి ఇవ్వాలని స్థానిక ఎన్నికలలో తగిన ముల్యాం బీడీ కార్మికులు చెల్లించుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌టీయూ, రాష్ట్ర నాయకురాలు, వెంకట్ లక్ష్మి, అనసూయ, నాయకులు గంగదర్,నాంపల్లి, శంషు,దుర్గయ్య,యస్, రాంచేంద్రం, బుర్రి లింగం, లక్ష్మి నారాయణ, శంకర్, శివాజీ, సిద్దమ్మ సుజాత,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్

నవతెలంగాణ-లింగంపేట్



లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామ సమీపంలో సోమవారం సాయంత్రం ఇసుక ట్రాక్టర్లు సీజ్ చేశామని లింగంపేట ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు. పాములవాగు నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో ఐలపూర్‌కు చెందిన నాగళ్ల ఆనంద్‌ను పట్టుకొని నిందితునిపైన కేసు వేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్టు తెలిపారు.

## నూతన విధానాలతో ఎల్ఐసీ ఏజెంట్ల పొట్ట కొట్టొద్దు


ఎల్ఐసీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఏజెంట్‌లు

నవతెలంగాణ-రామారెడ్డి

జీవిత బీమా కార్పొరేషన్ నూతన విధానాలతో ఏజెంట్ల పొట్ట కొట్టొద్దు అని సోమవారం ఏజెంట్ల సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పలువురు అన్నారు. పాత విధానాన్ని అమలు చేయాలని, కార్పొరేషన్‌కు పిల్లర్లు గా పని చేసే ఏజెంట్ల హక్కులను కాలరాయడం సరైనది కాదని అభిప్రాయపడ్డారు. పాలసీ హెూల్డర్లకు బోనస్ పెంచాలని డిమాండ్ చేశారు. లియా పి పిలుపుమేరకు సోమవారం భోజన విరామ సమయంలో జిల్లా కేంద్రం లోని యల్ఐసి కార్యాలయం ముందు గేట్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు మోహన్, బ్రాంచ్ అధ్యక్షులు కదం నారాయణరావు, కార్యదర్శి ప్రదీప్ జైన్, కోశాధికారి ఉమాపతి, నాయకులు బైరయ్య, మోహన్ రెడ్డి, పుట్ట నారాయణ, బాయికాడ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా వాసికి హైదరాబాదులో సత్కారం

నవతెలంగాణ-సదాశివనగర్

భారతీయ కళా సంస్కృతి 8వ అన్యువల్ ఈవెంట్ హైదరాబాద్ లోని ఫీనిక్స్ అరేనా (మాదాపూర్) లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్యాన్స్, ఆర్ట్స్, నృత్యం, సంగీతం లో రాష్ట్రస్థాయిలో డిస్టింక్షన్ సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన దీపిక కు పేరిణి లో డిస్టింక్షన్ సాధించినందుకు, మెమెంటో, చెక్‌తో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాబోయే తరాలకు తెలంగాణ పేరిణి నృత్యం నేర్పిస్తానని తెలిపారు.

## అనీమియా రోగికి ఓ పాజిటివ్ రక్తం అందజేత

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కుప్రియాల్ గ్రామానికి చెందిన పోచవ్వ (70) వృద్ధురాలు అనీమియా వ్యాధితో బాధపడుతుండడంతో వారి కుటుంబ సభ్యులు ఓ పాజిటివ్ రక్తం కావాలని సంప్రదించడంతో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త రాకేష్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి సకాలంలో రక్తాన్ని కేబీసీ రక్తనిధి కేంద్రంలో అందజేసినట్టు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు. రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున అభినందనలు తెలియజేశారు.

## పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యం

నవతెలంగాణ-కామారెడ్డి

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సోమవారం మున్సిపల్ చైర్పర్సన్ చెత్త సేకరణకు 76 తోపుడు బండ్లను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఎక్కడ ఎలాంటి చెత్త పేరుకుపోకుండా ఉండడం కోసం తోపుడు బండ్లు ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్, మాదూరి అనూష, ప్రసన్నకుమార్, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని వెస్లీనగర్ తాండలో బాల్య వివాహాలపై లింగ నిర్ధారణ నిరోధక చట్టంపైన అవగాహన కార్యక్రమాన్ని మహిళ శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కులు, మహిళల రక్షణపై సోమవారం అవగాహన సమవేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పలు అంశాలపై తండావాసులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బాదవత్ బుజ్జీ, డిసిపిఓ చైతన్య, చైల్డ్ హెల్ప్‌లైన్ సాయికిరణ్, కమల్, కల్యాణితో పాటు అంగన్వాడీ టీచర్లు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేయించుకున్న బాధితులకు సీఎం సహాయనిధి ద్వారా 145మందికి రూ.41,75,500 విలువ గల చెక్కులు అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## ప్రజావాణికి 65 ఫిర్యాదులు


ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్, ఇతర అధికారులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా చేప పిల్లల పంపిణీ

- జిల్లా ఫిషర్‌మెన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్


మాట్లాడుతున్న జిల్లా ఫిషర్‌మెన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా చేపల పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించిందని జిల్లా ఫిషర్‌మెన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం నగరంలోని కాంగ్రెస్ భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఈ నెల 8న చేపల పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని గంగపుత్రులకు నాణ్యతతో కూడిన, కౌంటింగ్ పద్ధతి ద్వారా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపడుతుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి జిల్లా గంగపుత్రులకు నాణ్యమైన సీడ్ లేదని సగమే ఇస్తున్నారని ఆరోపిస్తున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన చేప పిల్లల పంపిణీలో గంగపుత్రులు ఆర్థికంగా ఎదగలేదని, కోట్లల్లో చేప పిల్లలు పంపిణీ చేస్తున్నామని లక్షల్లో కూడా పంపిణీ చేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రమోటర్ శ్రీనివాస్, అన్నయ్య శ్రీనివాస్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ సెట్ వితరణ


కంప్యూటర్ సెట్ అందజేస్తున్న పుప్పాల నవీన్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన పుప్పాల నవీన్ రూ.25వేల విలువైన కంప్యూటర్ సెట్‌ను విరాళంగా అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎస్.ఆంధ్రయ్య సోమవారం తెలిపారు. నవీన్ కుమారుడు పుప్పాల వైభవ్ ఇదే పాఠశాలలో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్నట్లు ఆయన తెలిపారు. నవీన్ కూడా 1996-97 బ్యాచ్‌లో పదవ తరగతి ఇక్కడే చదివినట్లు ఎంఈఓ వివరించారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు రూ.25వేల విలువైన కంప్యూటర్ అందించిన పుప్పాల నవీన్‌కు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల తరపున ఎంఈఓ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీలు అంజయ్య ఫిజికల్ డైరెక్టర్ నాగేష్, ఉపాధ్యాయ బృందం సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే డీఏ, పీఆర్సీ పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రభుత్వం వెంటనే డీఏ, పీఆర్సీ పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తపస్ జిల్లా బాధ్యులు పి.రాజేష్ నేతృత్వంలో డిచ్‌పల్లి తహసీల్దార్ బి.ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఏ, పీఆర్సీ పెండింగ్ బిల్లుల పరిష్కారం కోరుతూ చేపడుతున్న దశలవారి ఉద్యమంలో భాగంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఇవ్వాల్సిన ఐదు డీఏలలో మొక్కుబడిగా ఒక డిఏ మాత్రం ఇవ్వటం అన్యాయమన్నారు. పీఆర్సీ పెండింగ్ బిల్లుల సమస్యల విషయంలో ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల బాధ్యులు బి.వెంకట్రామ్ యాదవ్, బి.రమేష్, ఎ.గోవర్ధన్, ఎన్.తిరుపతి, ఎం.రామానుజాచారి పాల్గొన్నారు.

# ప్రజలు కలిసిమెలిసి ఉండటం ముఖ్యం

- ఏక్ భారత్.. శ్రేష్టభారత్ ఛాయాచిత్ర ప్రదర్శనలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్/మాక్లూర్

ప్రజలు కలిసిమెలిసి ఉండటం ముఖ్యమని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి అన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన విశిష్టతల ఫోటో ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లాకు సంబంధించిన ఒగ్గు కథ కళాకారులు ప్రదర్శించిన కళారూప ప్రదర్శన అలరించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అంటే కుల మతాలతో నిత్యం భయాందోళన మధ్య బతకడం కాదు.. ఏకతాటిపై నిలిచి ఒక్కటిగా కలిసిమెలిసి ఉండడం ముఖ్యమని ఆయన సూచించారు. నేడు దేశంలో కులమత విద్వేషాలు రాజకీయ నాయకుల కారణంగానే పెరుగుతున్నాయని విద్యార్థులు దీనిని గమనించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

- విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని


మాక్లూర్ : చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

### సక్రమంగా అందించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని సక్రమంగా అందించాలని స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. మండలంలోని పిప్రి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 లక్షల నిధులతో ఈ ప్రయోగశాల నిర్మాణం జరగబోతుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనం నిర్వహణ తీరును పరిశీలించారు. శిథిల భవనాల స్థానంలో 6 నూతన గదుల నిర్మాణానికి కృషి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొండి విశ్వనాథ్ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకం భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

- ఊరికి మంచి చేసేవాళ్లను ఎన్నుకోండి..

మాక్లూర్ : వచ్చే స్థానిక ఎన్నికల్లో గ్రామాలకు మంచి చేసే వాళ్ళను ఎన్నుకోవాలని ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఈ డబ్బులు ప్రజలవని.. మీ డబ్బులు మీకు ఇస్తున్నా' మని తెలిపారు. గ్రామాల్లో అందరూ కలిసి ఉండాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసి మంచి వాళ్ళను, అభివృద్ధి చేసే వాళ్ళను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేశారని, అందులో ఎవ్వరిమాట నడవబోదని తెలిపారు. డబ్బులు ఇస్తే ఇండ్లు వస్తాయని చెప్పితే నమ్మవద్దని, స్థలాలున్న ప్రతి ఒక్కరికీ వస్తాయని తెలియజేశారు. మండలంలోని 121 చెక్కులను, ఆలూరు మండలంలోని 39 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాయ్‌సింగ్, తహసిల్దార్ శంకర్, ఉప తహశీల్దార్ పద్మావతి, ఆర్ఐ షాపి, ఎస్సై రాజశేఖర్ లబ్దిదారులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నాయకులకు అవమానం...

చెక్కుల పంపిణీకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు అవమానం జరిగింది. స్టేజ్‌పైకి నామినేటెడ్ పోస్టులు, ప్రజాప్రతినిధులను పిలువకపోవడంతో వారు కోపోద్రిక్తులయ్యారు. గొడవ చోటుచేసుకోవడంతో పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది వచ్చి బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమం పూర్తయిన తరువాత తహశీల్దార్ శంకర్‌ను కాంగ్రెస్ నాయకులు నిలదీశారు. దీంతో 'ఎమ్మెల్యే ఎవ్వరినీ పిలువవద్దన్నారు. మరోసారి ఇలా జరగకుండా చూస్తాం.' అని ఆయన సమాధానమిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం

- లండన్ కాంగ్రెస్ ఓవర్సీస్ ఉపాధ్యక్షులు ఆర్.సుధాకర్‌గౌడ్
- లండన్‌లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్నకు ఘన సన్మానం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం ఉందని లండన్ కాంగ్రెస్ ఓవర్సీస్ ఉపాధ్యక్షులు ఆర్.సుధాకర్‌గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నాయకత్వంలో లండన్‌లో సోమవారం పెద్దఎత్తున సభను నిర్వహించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం జరిగిందనడానికి నిదర్శనం.. బీర్ల ఐలన్న ఎమ్మెల్యే కావడమేనని తెలిపారు. ప్రస్తుతం లండన్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ అంటే ప్రాముఖ్యత పెరిగిందని, అందుకనే బీర్ల ఐలన్నకు పెద్దఎత్తున సన్మానం చేసినట్టు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ముందుచూపుతో ఆలోచించి ఆ నిర్ణయాలను తీసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆలోచిస్తున్నాడని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రాగానే ఈపాటికి 30 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టిందని తెలిపారు. అలాగే రేవంతన్న సారథ్యంలో యువతకు ఉపాధి నైపుణ్యం శిక్షణ రంగాలలో స్కిల్స్ యూనివర్సిటీలను ప్రారంభిస్తున్నారని వివరించారు.


మాట్లాడుతున్న ఆర్.సుధాకర్‌గౌడ్

## అవినీతికి తావులేకుండా వర్సిటీని అభివృద్ధి చేయండి

- వైస్ ఛాన్స్‌లర్‌కు పిడిఎస్‌యూ వినతి



వినతిపత్రం అదజేస్తున్న పిడిఎస్‌యూ నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, అవినీతికి తావులేకుండా చూడాలని పీడీఎస్‌యూ నాయకులు పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ యూనివర్సిటీ పీడీఎస్‌యూ కమిటీ ఆధ్వర్యంలో వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ టి.యాదగిరి రావును కలిసి సమస్యలు వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ.. కబ్జాకు గురవుతున్న యూనివర్సిటీ భూములపై న్యాయపరంగా ముందుకు పోవాలని, గర్ల్స్ హాస్టల్ పనులు త్వరగా ప్రారంభించాలని కోరారు. యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, విద్యార్థుల నుంచి మెస్‌ఛార్జీలు వసూలు చేయొద్దని విన్నవించారు. స్పోర్ట్స్ కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి స్పోర్ట్స్ పరికరాలు అందుబాటులో ఉంచాలన్నారు. హెల్త్ సెంటర్‌లో స్టాఫ్, హాస్టల్స్‌లో మెరుగైన భోజనం అందించాలని, ఇంటిగ్రేటెడ్ కోర్సుల సర్టిఫికెట్లకు ఎటువంటి డబ్బులు తీసుకోవద్దని కోరారు. తరగతులు రెగ్యులర్‌గా జరిగేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రిన్స్, యూనివర్సిటీ కార్యదర్శి జయంతి, వర్సిటీ నాయకులు రవీందర్, అక్షయ్, బిందు, ఆకాష్, మోహిత్, విజయ్, నితీన్, హన్మాండ్లు, రాకేష్, చందు, తరుణ్, సాయి, బాలాజీ పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాల చదువుకు ఆర్థికసాయం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

టీడీపీ కార్యకర్తల కుటుంబంలో విద్యార్థుల చదువుల కొరకు ఆర్థిక సహాయం అందిస్తోందని పార్లమెంట్ కన్వీనర్ దేగాం యాదాగౌడ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ కార్యాలయంలో 2024-26 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్టోబర్ 26న డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉన్నవారికి గతంలో ఉన్న రెండు లక్షల ప్రమాద బీమాను రూ.5 లక్షలకు పెంచారని అన్నారు. క్రియాశీల కార్యకర్తలు ఎవరైనా మరణిస్తే వారికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10,000 ఇచ్చే విధంగా కార్యచరణ రూపొందించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు, పునరుద్ధరణ అక్టోబర్ 26 నుంచి 40 రోజులు చేసుకోవడానికి సమయం ఉంటుందని అన్నారు. కార్యకర్తల కుటుంబంలో విద్యార్థుల చదువుల కొరకు ఆర్థికసహాయం అందిస్తోందని వివరించారు. తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధిని చూసి, నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి మైనార్టీ నాయకులు పార్టీలో చేరారు. వీరికి పార్లమెంట్ కన్వీనర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ నియోజకవర్గ ఇన్చార్జిలు వినోద్ కుమార్, కోట గోపాల్‌రెడ్డి, మాజీ పార్లమెంట్ కమిటీ నాయకులు పావులూరు వెంకటేశ్వరరావు, జ్యోతి నారాయణ, బ్రహ్మానందచారి, వీర చారి, మాజీ పట్టణ అధ్యక్షులు అంబిక సత్యనారాయణ, మాజీ అనుబంధ సంఘం అధ్యక్షులు బొబ్బా నరసింహ, శ్రీనివాస్ బాబు, సచిన్ పటేల్, రావెళ్ల శ్రీను, ఫెరోస్, లక్ష్మీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


సభ్యత్వ నమోదును అందజేస్తున్న యాదగౌడ్

## బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ


బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న వినయ్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూర్ మండల కేంద్రంలో పలువురు బాధిత కుటుంబాలను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పొద్దుటూరు వినయ్ కుమార్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. మండల కేంద్రంలోని పారిశుధ్య కార్మికురాలు ఎల్లుబాయ్ అనారోగ్య కారణంతో మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను, అనారోగ్యంతో బాధపడుతున్న గోవింద్ రమేష్ ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కండెల నవీన్ తాతయ్య నర్సయ్య ఇటీవలే మృతిచెందడంతో వారి ఇంటికి వెళ్లి వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టణంతో పాటు పెర్కిట్, డొంకేశ్వర్ మండల కేంద్రంలో పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలూర్ మండలాధ్యక్షుడు ముక్కెర విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కుల పరిరక్షణ ముఖ్యం

- పౌరసరఫరాల అధికారి రవీందర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వినియోగదారుల హక్కుల పరిరక్షణ ముఖ్యమని పౌరసరఫరాల అధికారి రవీందర్ అన్నారు. ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ క్యాంపస్‌లో నిజామాబాద్ జిల్లా పౌరసరఫరాల అధికారి రవీందర్ రెడ్డి కేంద్ర వినియోగదారుల హక్కుల పరిరక్షణ అథారిటీ (సిసిపిఏ)కు సంబంధించిన సమాచారాన్ని సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్రమ వ్యాపారాలకు సంబంధించిన విధానాలు, ఉచిత బహుమతుల వ్యాపారాలు, సెలబ్రిటీల ఫోటోలతో కూడిన వ్యాపార అమ్మకాలు, పండగల సందర్భంలో లక్కీ స్కీమ్‌లతో కూడిన వ్యాపారాల వల్ల వినియోగదారులు మోసపోవడానికి అవకాశం ఉన్నందున కేంద్ర వినియోగదారుల హక్కుల పరిరక్షణ అథారిటీకి ఫిర్యాదు చేసి, తగిన పరిష్కారం, నష్టపరిహారం పొందవచ్చునని తెలిపారు. సెలబ్రిటీలు నటించిన వ్యాపారాల వల్ల వినియోగదారులు మోసపోతున్నారని ధృవీకరణ జరిగితే, ఆయా వ్యాపార ప్రకటనలలో నటించిన సెలబ్రిటీలు, సినిమా యాక్టర్స్‌కు భారీ జరిమానా విధించే అవకాశం ఉందని, వినియోగదారుల హక్కుల పరిరక్షణ ప్రధాన అంశమని పౌరసరఫరాల అధికారి రవీందర్ అన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు, కామారెడ్డి, జగిత్యాల, బోధన్, ఆర్మూర్‌లలో సిసిపిఏ వినియోగదారుల చైతన్య కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సిసిపిఏ కమిటీలలో ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఐసిడిఎస్ కార్యకర్తలు, పత్రికా ప్రతినిధులు, రిటైర్డ్ ఉద్యోగులు తప్పనిసరిగా చేరాలని తెలిపారు. అట్టడుగు వర్గాల నుంచి మధ్యతరగతి, ఉన్నత వర్గాల వరకు అందరికీ ఉపయోగపడే వినియోగదారుల చైతన్య కమిటీల ఏర్పాటు తప్పనిసరని వివరించారు. అనంతరం ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు పెందోట అనిల్ కుమార్, సందు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు వి.యస్.వర్మ, సంయుక్త కార్యదర్శులు గైనీ రత్నాకర్, ఆర్మూర్ ప్రతినిధులు రాజుల రామనాథం, యాటకర్ల దేవేశ్, సిసిపిఏ పోస్టర్‌ను విడుదల చేశారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టిని సారించండి

- ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి

నవతెలంగాణ-రెంజల్

చిన్నారులకు పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని, ప్రతినెలా ఎత్తు బరువులను చూసి వారికి నాణ్యమైన భోజనాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి స్పష్టం చేశారు. రెంజల్ మండల కేంద్రంలో సోమవారం క్లస్టర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన అందించాలన్నారు. బరువు తక్కువ గల పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆర్.బి.ఎస్‌కే ద్వారా వారికి వైద్యం అందేలా చూడాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన రికార్డులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, గర్భిణి బాలింతల విషయంలో పౌష్టికాహారం తీసుకుని ఇలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. చిన్నారుల హాజరుశాతం ఆన్లైన్లో నమోదు చేయాలని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడి టీచర్లు తమ విద్య పట్ల అశ్రద్ధ వహిస్తే వారిపై చర్యలు తప్పవని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో రెంజల్ మండలంలోని 36 అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## నవంబర్ 7 నుంచి లింబాద్రిగుట్ట బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-భీంగల్ రూరల్

నవంబర్ 7 నుంచి 17 వరకు భీంగల్ లింబగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు వ్యవస్థాపక ధర్మకర్త పార్థసారథి తెలిపారు. నవంబర్ 7న స్వామివారు గ్రామం నుంచి కొండపైకి బయలుదేరుట, 8వ రోజున అంకురార్పణ, ధ్వజరోహణం, 9న ఏకాక్షరి హవనం, 10న శ్రీవారి కల్యాణ ఎదురుకోలు ఉంటుందని పేర్కొన్నారు. 11న కళ్యాణం, 12న గరుడ సేవ, 13న గిరి ప్రదక్షిణ, 14న చక్ర తీర్థం, పూర్ణాహుతి ఉంటాయని వివరించారు. 17న ఉద్వాసన బలి ప్రధానం, పుష్కరిణిపై డోలసేవా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై, బ్రహ్మోత్సవ సేవలలో పాల్గొని, స్వామివారిని దర్శించుకోవాలని వ్యవస్థాపక బృందం కోరారు.

## ఉద్యోగ కల్పనపై అవగాహన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

విద్యార్థులకు ఉద్యోగ కల్పన, దానికి కావలసిన నైపుణ్యాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రామన్‌రెడ్డి తెలిపారు. స్థానిక గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల (స్త్రీ) నిజామాబాద్‌లో తెలంగాణ స్కిల్స్, నాలెడ్జ్ సెంటర్ (టిఎస్‌కెసి) వారి ఆధ్వర్యంలో దేశ్‌పాండే ఫౌండేషన్, స్కిల్ ప్లస్ ప్రోగ్రాం "వర్క్ షాప్ ఆన్ క్యాంపస్ టు కార్పొరేట్ పర్సనాలిటీ డెవలప్మెంట్, ఎంప్లాయిబిలిటి స్కిల్ ప్రోగ్రాం ద్వారా తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగ కల్పన, దానికి కావాల్సిన నైపుణ్యాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రామన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. స్కిల్ ప్లస్ ప్రోగ్రాం హెడ్ శేఖర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌కేసి ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.రామకృష్ణ, కామర్స్ విభాగాధిపతి కె.వినయ్ కుమార్, బీబీ రంజిత, టిఎస్‌కెసి మెంటర్ ఎన్.శ్రీకాంత్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ముప్పా గంగారెడ్డిని కలిసిన కిసాన్ ఖేత్ మండలాధ్యక్షులు

నవతెలంగాణ-ముప్కాల్

నిజామాబాద్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డిని కిసాన్ కాంగ్రెస్ ముప్కాల్ మండలాధ్యక్షులు బద్దం సాగర్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బద్దం సాగర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ఎన్నో రోజుల నుంచి సేవలందించడంతో ఈ పదవి దక్కిందన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో పదవులు ఆశించాలని అన్నారు.



గంగారెడ్డిని సన్మానిస్తున్న సాగర్‌రెడ్డి



## సెపక్ తక్రా సబ్ జూనియర్ రాష్ట్ర జట్టుకు సాత్విక్, భవిక్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

హైదరాబాద్‌లోని విక్టరీ ప్లే మైదానంలో జరిగిన సెపక్ తక్రా సబ్ జూనియర్ ఓపెన్ ఎంపికలో జిల్లాకు చెందిన సాత్విక్, భవిక్ ఎంపికైనట్టు జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గాధరి సంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు కేరళ రాష్ట్రంలో జరిగే టోర్నమెంట్‌లో పాల్గొనున్నట్టు వివరించారు. క్రీడాకారులు ఎంపిక పట్ల జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్షులు, నూడా చైర్మన్ కేశ వేణు, ఉపాధ్యక్షులు ల్యాబ్ గంగారెడ్డి, దీపిక, సతీష్ రెడ్డి, కార్యనిర్వహణ కార్యదర్శి, కోచ్ చామకురా భాగరెడ్డి, సామ ప్రతాప్, మీసాల ప్రశాంత్ కుమార్ సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.





# శాస్త్ర సాంకేతికతకు గణితమే మూలాధారం

- వైస్ ఛాన్స్‌లర్ టి.యాదగిరిరావు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

శాస్త్ర సాంకేతికతకు గణితమే మూలాధారమని వైస్ ఛాన్స్‌లర్ టి.యాదగిరి రావు అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (టీజీసీఓఎస్‌టీ) సంయుక్తంగా తెలంగాణ యూనివర్సిటీ జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంపాక్ట్ అఫ్ మ్యాథమెటిక్స్ ఆన్ ఆల్ఫా జనరేషన్ అనే అంశంపై సోమవారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ యూనివర్సిటీ వైస్-ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు పాల్గొని మాట్లాడుతూ.. ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త రామానుజాచార్యుల ఆవిష్కరణలు ఈ ప్రపంచానికి అద్భుత ప్రగతిని అందించాయన్నారు. గణితశాస్త్రం నూతన ఆవిష్కరణలో కీలకపాత్ర పోషిస్తూ సమాజంలో అన్ని శాస్త్రాలను ప్రభావితం చేస్తుందన్నారు. గణిత శాస్త్ర భావనలు ప్రధానంగా శాస్త్ర సాంకేతిక, ప్రసార రంగాన్ని బలోపేతం చేసి సమాజ పురోభివృద్ధికి దారిచూపాయని తెలిపారు.





మాట్లాడుతున్న వైస్ ఛాన్స్‌లర్ యాదగిరిరావు

సెమినార్‌లో కీలక ఉపన్యాసకులుగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి హాజరై ఆల్ఫా జనరేషన్‌లో గణిత శాస్త్రం అనువర్తనీయం గురించి, ట్రాఫిక్ వెయిటింగ్ టైంను తగ్గించే క్యూయింగ్ థియరీని, సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్, కంప్యూటర్లలో గణితశాస్త్రం ప్రాధాన్యతను వివరించారు. ఈ సెమినార్లో సుమారు 200ల మంది విద్యార్థులు పాల్గొని పలు రకాల పోటీలను నిర్వహించారు. పోస్టర్ ప్రజెంటేషన్లో, క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు అతిథులు బహుమతులు అందించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ, మ్యాథమెటిక్స్ హెడ్ డిపార్ట్మెంట్, సైన్స్ డీన్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్.ఆరతి, టీజీ కాస్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.వాసం చంద్రశేఖర్, గణిత శాస్త్ర విభాగం ఆచార్యులు డాక్టర్ బి.శ్రీనివాస్, పద్మ, చంద్రశేఖర్, వివిధ అఫ్లియేటెడ్ కళాశాల మ్యాథమెటిక్స్ ఆచార్యులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



పాల్గొన్న ఆచార్యులు, సిబ్బంది

## కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కె.గంగాధర్

- సన్మానించిన పలువురు



గంగాధర్‌ను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన కె.గంగాధర్‌రెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఎన్నికల్లో 'కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు'గా కె.గంగాధర్‌ను రాష్ట్ర పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వేళా సోమవారం ఉదయం స్థానిక గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులను ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో బద్దం నర్సరెడ్డి, సామ వెంకటరెడ్డి, అంజయ్య, పుష్ప నాథ్‌రెడ్డి. టి.సాయన్న, గద్దల గంగారం, బాల్‌రాజ్, విజయ్, దినేష్, సంజీవ్, కట్ట మహేష్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## గిరిరాజ్ కళాశాల పిజీలో 74 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆగస్ట్-2024లో నిర్వహించిన పీ.జీ. యం.ఏ., యం.కాం., ఎంఎస్సీ, బి.యల్.ఐ.ఎస్సి 2వ సెమిస్టర్ (రెగ్యులర్), 1వ సెమిస్టర్ (బ్యాక్‌లాగ్) పరీక్షా ఫలితాలను పరీక్షల నియంత్రణ అధికారిణి ప్రొఫెసర్ యం.అరుణ, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ బి.సాయిలు, గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాంమోహన్ రెడ్డి, కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి కె.భరత్‌రాజ్, కళాశాల అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు కే. వినయ్ కుమార్, డాక్టర్ యస్.జయప్రసాద్ ఆధ్వర్యంలో ప్రకటించారు. పరీక్ష ఫలితాలను https://gdcts.egg.gov.in/nizamabad.edu వెబ్‌సైట్‌లో పొందాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాంమోహన్‌రెడ్డి, కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి కె.భరత్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం ఉత్తీర్ణతలో 74.93 శాతం సాధించారని పేర్కొన్నారు.

## టీఎస్ఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రేమ్‌లాల్



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ సామాజిక రచయితల సంఘం (టిఎస్ఆర్ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జిల్లాకు చెందిన కవి, రచయిత బి.ప్రేమ్‌లాల్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు సతీష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రేమ్‌లాల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తన రచనలు, కవితలతో సమాజంలో చైతన్యం నింపుతానని, సామాజిక కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.

## అసిస్టెంట్ లైన్‌మెన్‌కు ఉత్తమ సేవా అవార్డు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బహుజన సాహిత్య అకాడమీ ఎనిమిదో జాతీయ వార్షికోత్సవాలను సోమవారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు అవార్డులను అందజేశారు. అసిస్టెంట్ లైన్‌మెన్ (ఏఎల్ఎం) కమలాకర్ ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు రాధాక్రిష్ణ అవార్డును అందజేశారు. ఏడీ నగేశ్, కనస్ట్రక్షన్ ఏడీఈ తోట రాజశేఖర్, టౌన్-2 ఏడీఈ ప్రసాద్ రెడ్డి, డి-5 ఏఈ అజారుద్దీన్, డి2, డి5 సిబ్బంది తదితరులు కమలాకర్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగరాజు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బాల్కొండ సొసైటీ చైర్మన్ నాగులపల్లి సూరజ్‌రెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి సొసైటీ డైరెక్టర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ సూరజ్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన ధాన్యాన్ని సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి అమ్ముకోవాలని తెలిపారు. సొసైటీ డైరెక్టర్లు ప్రసాద్ గౌడ్, పెద్ద బాలరాజు, రాజేశ్వర్ గౌడ్, మండల గంగారం, సొసైటీ సీఈఓ మొహిద్ పాషా, ఏఈఓ రేష్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్‌గౌడ్, యూనుస్, ప్రవీణ్‌గౌడ్, బండి మల్లేష్, అరవింద్, ఆరేపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మెన్

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సోమవారం పంపిణీ చేసినట్లు పశు వైద్యాధికారి తెలిపారు. గ్రామంలో రెండు బృందాలుగా ఏర్పడి 345 తెల్లజాతి పశువులు, 296 నల్లజాతి పశువులకు టీకాలను అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పశువైద్య అధికారులు నాగరత్న, గంగరాజు, సిబ్బంది నవీన్, లక్ష్మణ్, సావిత్రి, గోపాల మిత్రలు భాస్కర్‌గౌడ్, యశ్వంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్మారక కబడ్డీ, వాలీబాల్ పోటీలు ప్రారంభించిన సిఐ



పోటీలను ప్రారంభించిన సీఐ

నవతెలంగాణ-మెండోరా

అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మాకూరి వినోద్, గుంటి రవి జ్ఞాపకర్థంగా స్మారక ఓపెన్ టోర్నమెంట్ పోటీలను ఆర్మూర్ రూరల్ సిఐ శ్రీధర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ పోటీలు మూడు రోజులు కొనసాగుతాయని యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ నారాయణ, వేల్పూర్ మార్కెట్, సావెల్ సొసైటీ చైర్మెన్లు ముత్యంరెడ్డి, రాజారెడ్డి, వివిధ పార్టీల నాయకులు సాయరెడ్డి, మిట్టపల్లి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-బోధన్

మైనారిటీ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న మైనారిటీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్‌కు మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. బోధన్ పట్టణంలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొనడంతో మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఆయనను కలుసుకొని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఎంసెట్, నీట్ పరీక్షలకు కావాల్సిన పుస్తకాలు అందుబాటులో ఉంచారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మైనారిటీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వానికి విన్నవించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ మసూద్ అహ్మద్, రాష్ట్ర అడ్వైజర్ కౌన్సిల్ నాయకులు ప్రిన్సిపాల్ మహమ్మద్ అబ్దుల్ బషీర్, జిల్లా ఇన్చార్జి డాక్టర్ సయ్యద్ హమీద్, ఉపాధ్యక్షులు మహమ్మద్ షఫీ, జమీల్ అహ్మద్ ఖాన్, ఎండి మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన అంగన్వాడీ ఆయాకు ఘన సన్మానం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి - 1 అంగన్వాడీ కేంద్రంలో జూలై నెలలో 65 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఉద్యోగ విరమణ పొందిన ఆయా గంగామణికి మండలంలోని అంగన్వాడీ టీచర్లు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, మండల పాలన అధికారి హెచ్.శ్రీనివాస్ పాల్గొన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి, మండలంలోని అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

- కాంగ్రెస్ మండలాధ్యక్షులు నవీన్‌గౌడ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రైతులందరికీ గిట్టుబాటు ధర ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సహకార సొసైటీల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని, రైతులందరూ తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కాంగ్రెస్ పార్టీ ఇందల్‌వాయి మండలాధ్యక్షులు మోత్కురి నవీన్‌గౌడ్ అన్నారు. ఐకెపి ఎపిఎం సువర్ణ, మహిళా సంఘాల సభ్యులతో కలిసి సోమవారం ఇందల్‌వాయి మండలంలోని సంస్థాన్ సిర్నపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలం పంట సీజన్‌లో సన్నరకం వరి ధాన్యాన్ని అత్యధికంగా సాగుచేశారని రైతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ మద్దతు ధరతో పాటు అదనంగా అందజేస్తుందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కిసాన్ ఖేత్ మండలాధ్యక్షులు ఎల్ఐసి గంగాధర్, ఐకెపి సిసిలు, రైతులు మహిళలు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పలువురు

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

- ఏబీవీపీ ధర్వర్యంలో రాస్తారోకో
- అరెస్టులు చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-బోధన్

ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరుతూ సోమవారం ఏబీవీపీ నాయకులు బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ శశిధర్ మాట్లాడుతూ.. గత 3 సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపో వడంతో పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో కళాశాలలు మూ సుకునే పరిస్థితి వచ్చిందని దాంతో విద్యార్థులు చదువు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కావున ప్రభుత్వం తక్షణమే ఫీజు రియింబ ర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఏబీవీపీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయ డంతో విద్యార్థి సంఘం నాయకులకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. అయినా వారిని బలవంతంగా జీపులో ఎక్కించి పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కునాల్, ప్రవీణ్, సంజయ్, ఓంకార్, వెంకటేశ్, వెంకటరెడ్డి, రవితేజ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకోలో పాల్గొన్న ఏబీవీపీ నాయకులు

# హాస్టల్‌లో గదుల కొరత తీర్చాలి

- సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన విద్యార్థుల తల్లిదండ్రులు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో తల్లిదండ్రుల సలహా కమిటీ సమావేశాన్ని నిర్వహించినట్లు హాస్టల్ వార్డెన్ రాధారాణి సోమవారం తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను వసతి గృహాలకు పంపించి, వారి సమస్యలను తెలుసుకోవడానికి తల్లిదండ్రుల సలహా కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు జిల్లా పరిషత్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు భూమాయప్ప అన్నారు. తమ పిల్లల సమస్యలను తెలుసుకునే అవకాశం ఈ సమావేశాల ద్వారా తెలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికలు చదువుకునే ఈ వసతి గృహంలో గదుల కొరత ఉందని బాలికల తల్లిదండ్రులు పేర్కొనడంతో ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని వారు పేర్కొన్నారు. బాలికలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన భోజనం అందించాలని తల్లిదండ్రులు కోరారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రాధారాణి, పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు శంకర్, అరుణ్, వ్యాయామ ఉపాధ్యాయులు సి.కె.మూర్తి, బాలికల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న పలువురు

# 'ఎల్ఆర్ఎస్' భూముల సర్వే

నవతెలంగాణ-ముప్కాల్/రెంజల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలనుసారం 'ఎల్ఆర్ఎస్' భూములపై సర్వే పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం మండల కేంద్రంతో పాటు మండలంలోని రెంజర్ల, నాగంపేట్, కొత్తపల్లి, నల్లూర్, వేంపల్లి, వెంచిర్యాల గ్రామాల్లో ఆయా పంచాయతీ సెక్రటరీలు తోటి సిబ్బందితో కలిసి సర్వే పనులు ముమ్మరంగా చేపట్టారు. ఆనాడు ఎల్ఆర్ఎస్ పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాల ఆధారంగా సర్వే పనులు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ముప్కాల్, నాగంపేట్, రెంజర్ల పంచాయతీ సెక్రటరీలు మల్లేష్ యాదవ్, నగేష్, గౌతమి, పంచాయతీ సిబ్బంది, భూ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



ముప్కాల్ : సర్వే చేస్తున్న అధికారులు

**సాటాపూర్ గ్రామంలో ఎల్ఆర్ఎస్ స్థలాలు పరిశీలన**

రెంజల్ : మండలంలోని సాటాపూర్ గ్రామంలో ఎల్ఆర్ఎస్ స్థలాలను గ్రామ కార్యదర్శి మహబూబ్ అలీ సోమవారం పరిశీలించారు. గ్రామంలో ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన స్థలాలను సత్వరమే పూర్తి చేయాలని ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ స్థలాలను పరిశీలించడానికి నీటిపారుల శాఖ సూపర్వైజర్ శ్రీనివాస్, స్థానిక లబ్ధిదారుల సమక్షంలో స్థలాలను పరిశీలించి కొలతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కారోబార్ మంగురాం, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.